# సంక్షేమ పథకాలు చూసి ఓటెయ్యండి



దిలావర్‌పూర్ : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దిలావర్‌పూర్ : బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



లక్ష్మణచాంద : పాదయాత్రగా వెళ్తున్న చామన్‌పెల్లి గ్రామస్తులు

దిలావర్‌పూర్ నవంబర్ 9 : సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొడే రాజేశ్వర్ పేర్కొన్నారు. గురువారం దిలావర్‌పూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు అనిల్, కొడే నవీన్, దనే రవి, సప్పల నర్సయ్య, అన్వర్‌ఖాన్, కుంట గంగాధర్, నంద ముత్యం, సప్పల రవి, రమాకాంత్ ఉన్నారు.

**బీఆర్‌ఎస్‌లో పలువురి చేరికలు**

దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన యువకులు వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో గురువారం చేరారు. వీరికి బీఆర్‌ఎస్ మండల నాయకులు పాల్దె అనిల్, దనే రవి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి కొడుకు గౌతమ్ రెడ్డి, అల్లుడు రంజిత్‌రెడ్డిని కలిశారు. నిర్మల్ మరింత అభివృద్ధి చెందాలంటే మూడో సారి ఇంద్రకరణ్ రెడ్డి గెలిపించేందుకు యువత ముందుకొస్తున్నారని నాయకులు తెలిపారు. నాయకులు కొడె నవీన్, సుదర్శన్, శ్రీకాంత్, మహేశ్, ముజ్జు తదితరులున్నారు.

**చామన్‌పెల్లి గ్రామస్తుల పాదయాత్ర**

లక్ష్మణచాంద, నవంబర్ 9 : మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని చామన్‌పెల్లి గ్రామస్తులు గురువారం పాదయాత్రగా తరలివెళ్లారు. జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, చామన్‌పెల్లి గ్రామ సర్పంచ్ పడిగెల గంగాధర్, ఉప సర్పంచ్ సుదర్శన్ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి విజయ

# అభ్యర్థుల ఖర్చులు పక్కాగా లెక్కించాలి

నిర్మల్ టౌన్, నవంబర్ 9 : నిర్మల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను పక్కాగా లెక్కించాలని జిల్లా వ్యయ పరిశీలకులు, నోడల్ అధికారి ఎల్ విజయ అధికారులకు సూచించారు. ఆర్డీవో కార్యాలయంలో వ్యయ పరిశీలకుల అధికారులతో ఖర్చుల వివరాలపై ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో అభ్యర్థుల ప్రచారం, గోడ రాతలు, కరపత్రాలు, పోస్టర్లు, వాహనాలు, ఇతర అన్ని వివరాలను ప్రత్యేక బృందాలు, వీడియోగ్రాఫీ ద్వారా పరిశీలించి ఖర్చు వివరాలను లెక్కించాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు సాయినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

సోన్, నవంబర్ 9 : వినియోగదారుల కు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసి సంస్థ మనుగడకు కృషి చేయాలని జిల్లా విద్యుత్‌శాఖ అధికారి జయంత్‌రావుచౌహాన్ ఆదేశించారుజ. గురువారం నిర్మల్ మండలంలోని సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను నాణ్యతగా అందించే విధంగా చూడాలని, సకాలంలో బిల్లులు వసూలు చేయాలని సంస్థ మనుగడకు కృషి చేయాలని కోరారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా చూసుకోవాలని కోరారు. నిర్మల్, సారంగాపూర్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్ మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీఈ నాగరాజు, డీఈటీ రత్నకుమారి, ఎస్ఏవో సుదర్శన్, ఏడీ రంగస్వామి, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద బందోబస్తు



ఆర్డీవో కార్యాలయం విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది

నిర్మల్ టౌన్, నవంబర్ 9 : నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగి యనున్న నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వద్ద పోలీసులు ఆంక్షలను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు మొదటి సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు. రెండో సెట్ నామినేషన్‌ను శుక్రవారం వేయనున్న నేపథ్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద బందోబస్తును పెంచారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు శుక్రవారం తమ కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో వంద మీటర్ల పరిధిలో బారికేడ్లు, రూప్‌తాళ్లు ఏర్పాటు చేశారు. నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి ఆధ్వర్యంలో సీఐ పురుషోత్తమాచారి ఆధ్వర్యంలో మూడెంచెల భద్రతను ఏర్పాటు చేశారు. పోటీచేసే అభ్యర్థులతో పాటు మరో నలుగురికి మాత్రమే లోనికి అనుమతి ఇవ్వనున్నారు.

# ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మామడ, నవంబర్ 9 : ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ నిర్మల్ అసిస్టెంట్ డిపో మేనేజర్ ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొరిటికల్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సరిపడా బస్సులను నడుపుతున్నా ని, ప్రజలు ఆర్టీసిని ఆదరించాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. గ్రామస్తులకు సుమారు 80 ఉచిత పాస్‌లు, 40 రాయితీ పాస్‌లు అందిం చామన్నారు. యాత్రలు, శుభకార్యలకు బస్సుల ను అద్దె ప్రతిపాదికన అందిస్తామని, ఇందుకు ముందస్తు బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోపిడి భీంరెడ్డి, విలేజ్ బస్ ఆఫీసర్లు అల్గొట్ దేవేందర్, లక్క నర్సయ్య, కుంట మహేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు




గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ అధికారులు

## బస్సు పునః ప్రారంభించాలి

బోథ్, నవంబర్ 9 : హైదరాబాద్ నుంచి బోథ్ వరకు బస్సును తిరిగి పునః ప్రారంభించాలని వీడీసీ అధ్యక్షుడు గంగాధర్ గురువారం టీఎస్ ఆర్టీసీ కంట్రోల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజార్ హత్నూర్, సోనాల, బోథ్, నేరడిగొండ మండ లాల నుంచి విద్యార్థులు, వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్తారన్నారు. తిరిగి వచ్చేటప్పుడు బస్సు ఉండకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. హైదరాబాద్ నుంచి బోథ్ వరకు తిరిగి బస్సును నిరంతరంగా పునః ప్రారంభించాలని కోరారు.

## ఒకరికి మూడు రోజుల జైలు

సోన్, నవంబర్ 9 : మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 5న నిర్మల్ మండలం లంగ్డాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన తలారి శంకర్ ద్విచక్రవాహనాన్ని నడుపుతున్నాడు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా ఆయన మద్యం తాగినట్లు రుజువైంది. కోర్టులో హాజరుపర్చగా రెండో శ్రేణి న్యాయస్థానం మెజిస్ట్రేట్ అజీజ్ ఉర్ రహమాన్ తీర్పును వెల్లడించినట్లు పేర్కొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

నిర్మల్ అర్బన్, నవంబర్ 9 : నిర్మల్ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు, విన్నపాల కోసం శుక్రవారం డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం ప్రతిమా రెడ్డి పేర్కొన్నారు.



కేంద్రీయ శిక్షకులను సన్మానిస్తున్న ప్రతినిధులు

# కేంద్రీయ శిక్షకులకు సన్మానం

ముథోల్, నవంబర్ 9 : ముథోల్‌లోని నాగ్సెన్ నగర్‌లోని శిల్ శాంతి బుద్ధవిహార్ ఆవరణలో గురువారం భారతీయ బౌద్ధ మహసభ ఆధ్వర్యంలో కేంద్రీయ శిక్షకులుగా ఉత్తీర్ణులైన వాగ్మారే నారాయణ, శృంగారె గంగాధర్, రామచందర్ జంగ్మే, భీంరావు వాగ్మారే లక్ష్మణ్ చంద్రేను ఘనంగా సన్మానించారు. మహారాష్ట్రలోని ముంబైలో గల చైతన్య భూమిలో 11 రోజుల పాటు శిక్షణ పొందిన కేంద్రీయ శిక్షకుల పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. కేంద్రీయ శిక్షకుల పాత్ర ఎంతో కీలకమని బీఎస్ఐ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సంజయ్ బోధి కస్తూరె తెలిపారు. బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత ఆలోచన లను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిఎస్ఐ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ప్రభాకర్ గడ్‌పాలే, సంస్కార్ విభాగ్ ఉపాధ్యక్షుడు అబ్బారావు, కార్యదర్శి మెట్టు గంగాధర్, బీఎస్ఐ జిల్లా కార్యదర్శి బేరా పరమేశ్వర్, ఉపాసకులు గంగాధర్ చందనే, రామరావు వాగ్మారే, కేంద్రీయ శిక్షకులు గ్రామినేర్లు పాల్గొన్నారు.